RELEASED FROM
CPI(M) state office
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

- వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : ఫిబ్రవరి 21, 2016
విజయవాడ

రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 23 నుండి 25 వరకు నిరసన కార్యక్రమాలు

ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు)లో ఇటీవల జరిగిన ఘటనను సాకుగా చేసుకొని బిజెపి సంఘ్‌పరివార్ శక్తులు ప్రజల రాజ్యాంగ హక్కులపైన, ప్రగతిశీల శక్తులపైన చేస్తున్న దాడిని నిరసిస్తూ ఈ నెల 23 నుండి 25 వరకు వామపక్షాలు నిరసనలకు పిలుపునిచ్చాయి.

అసత్య ప్రచారం, అబద్ధపు సాక్ష్యాలతో అరెస్టు చేసిన జెఎన్‌యు విద్యార్థిసంఘం అధ్యక్షుడు కన్హయ్య కుమార్‌ను వెంటనే విడుదల చేయాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కులపై ఆర్ఎస్ఎస్, బిజెపి శక్తులు దాడిచేస్తున్నాయి. ఈ శక్తులే ఢిల్లీ హైకోర్టు ఆవరణలో పాత్రికేయులతో సహా అనేక మందిపై దాడి చేశారు. ఇట్లాంటి చర్యలను ప్రజాతంత్ర శక్తులు తీవ్రంగా ఖండించాలని వామపక్షాలు కోరుతున్నాయి. మతోన్మాద శక్తులు రాజ్యాంగ హక్కులపై దాడిచేయడాన్ని, హింసకు పాల్పడడాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజాస్వామిక హక్కులు కాపాడడానికి ఈ నెల 23 నుండి 25 వరకు రాష్ట్రమంతటా సభలు, సమావేశాలు, ప్రదర్శనలు తదితర నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని వామపక్షాలు నిర్ణయించాయి. ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశాయి.

పి.మధు
సిపిఐ(యం)

కె.రామకృష్ణ
సిపిఐ

వై.సాంబశివరావు
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

గుర్రం విజయకుమార్
సిపిఐ(యంఎల్)

యం.వెంకటరెడ్డి
యంసిపిఐ(యు)

ఎన్.మూర్తి
సిపిఐ(యంఎల్)లిబరేషన్

చిట్టిపాటి వెంకటేశ్వర్లు
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

బి.ఎస్ అమర్ నాథ్
యస్‌యుసిఐ(సి)

పి.వి.సుందరరామరాజు
ఫార్వర్డ్‌బ్లాక్

జానకి రాములు
ఆర్‌యస్‌పి